క్లుప్తంగా

హైడ్రా అధికారులకు ఫిర్యాదు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని సూరం చెరువు, బొమ్మలకుంట, జక్కల కుంట, మూస కుంట, భావండ్లకుంట్లను రియల్టర్లు పూడ్చి వేసి అక్రమంగా వెంచర్లు వేసి, ప్లాట్లు విక్ర యించారంటూ మున్సిపాలిటీ బీజేపీ సీనియర్ నాయకుడు గోరిగే దేవేందర్ శనివారం నగరం లోని హైడ్రా అధికారులను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఈ చెరువులకు అధికారులు స్పందిం చి ఎఫ్‌టీఎల్, బంఫర్ జోన్‌లను ఏర్పాటు చేయాలన్నారు.

లక్ష్మీనర్సింహాస్వామికి ప్రత్యేక పూజలు



ప్రత్యేక అలంకరణలో స్వామివారు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని జిన్నా యిగూడ లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో శ్రావణ మాసం చివరి శనివారం వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శనివారం స్వామివారికి ప్రీతి రోజు కావడంతో అభిషేకాలు, అలంకరణ, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. కార్యక్రమంలో ఆలయ అర్చ కులు అజయ్‌శర్మ, మురళీశర్మ, భక్తులు తది తరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలి



విజేతలకు బహుమతులు అందజేస్తున్న కౌన్సిలర్ రవినాయక్

తుక్కుగూడ: విద్యార్థులు చదువుతో పాటు క్రీ డారంగంలో రాణించాలని కౌన్సిలర్ బాదావత్ రవినాయక్ సూచించారు. మున్సిపాలిటీ కేం ద్రంలో నిర్వహించిన 2024 ఫ్రీడమ్ కప్ పోటీలు శనివారం ముగిశాయి. ఈ పోటీల్లో గెలిపొందిన విజేతలకు పేట అసోసియేషన్ అధ్యక్షుడు రాఘవరెడ్డితో కలిసి ఆయన బహు మతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇలా పోటీలు నిర్వ హించడం ద్వారా గ్రామీణ స్థాయిలో ఉండే క్రీడాకారులు తమ నైపుణ్యాలను ప్రదర్శించ వచ్చన్నారు. ప్రభుత్వాలు క్రీడారంగంలో యువతను ప్రోత్సహించాలన్నారు. కార్యక్ర మంలో నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి, రవి, ఆంజ నేయులు, స్వామి, శేఖర్, ప్రమోద్, సురేశ్, తేజ తదితరులు పాల్గొన్నారు.

'ఉద్యమకారులను ఆదుకోవాలి'

మంచాల: కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇ చ్చిన హామీ ప్రకారం తెలంగాణ ఉద్యమకారు లను ఆదుకోవాలని జేఏసీ మండల అధ్య క్షుడు లాలగారి జంగయ్య శనివారం ఒక ప్రక టనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల్లో భాగంగానే రాష్ట్ర సాధనకు త్యాగం చేసిన వారి కుటుంబాలను ఆదుకో వాలని పేర్కొన్నారు. 250 గజాల ఇంటి స్థలం, పెన్షన్, హెల్త్ కార్డు, ఉచిత బస్సు ప్రయాణం వంటి సదుపాయాలు కల్పిం చాలని పేర్కొన్నారు.

గణేశ్ ఉత్సవ కమిటీలతో సమావేశం

మంచాల: ఆరుట్ల రైస్ మిల్ చౌరస్తాలోని అక్షయ ఫంక్షన్ హాల్లో సోమవారం గణేశ్ ఉత్సవ కమిటీలతో ప్రత్యేక సమావేశం నిర్వ హించనున్నట్లు మంచాల ఏఎస్ఐ సతీశ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్న 2-00 గంటలకు సమావేశం ప్రారంభమవు తుందని తెలిపారు. ప్రతి ఉత్సవ కమిటీ నాయ కులు తప్పక హాజరు కావాలని సూచించారు.

విగ్రహావిష్కరణను విజయవంతం చేయండి

షాబాద్: మండల పరిధిలోని మాచన్‌పల్లిలో సెప్టెంబర్ 1వ తేదీన నిర్వహించ తలపెట్టిన రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహా విష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అంబేడ్కర్ కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తలారి సత్తయ్య, కోళ్ల యాదయ్య పిలుపునిచ్చారు. శనివారం మాచ న్‌పల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా మంత్రి శ్రీధర్‌బాబు, స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ హాజరవుతున్నట్లు తెలిపారు.

కబ్జాలను సహించం

- మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కేఎల్లార్
- బీఆర్ఎస్ హయాంలో చెరువులు, కుంటలు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం
- అర్హత కలిగిన ప్రతీ రైతుకు రుణమాఫీ చేస్తాం

మహేశ్వరం: గత బీఆర్ఎస్ పాలనలో చెరువులు, కుంటలు, ప్రభుత్వ భూములు కబ్జాలకు గురయ్యా యని, దీనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియో జకవర్గ ఇన్‌చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొ న్నారు. శనివారం మండల పరిధిలోని తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. గ తంలో కబ్జాలు, అన్యాక్రాంతమైన చెరువులు, ప్ర భుత్వ భూములను పరిరక్షించడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని హైడ్రా సం స్థను ఏర్పాటు చేసి ఆక్రమణలను కూల్చివేయిస్తు న్నారన్నారు. నియోజకవర్గంలోని బడంగ్‌పేట్, మీ ర్‌పేట్ కార్పొరేషన్లు సహ మహేశ్వరంలో కబ్జాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కి ఫిర్యాదు చేశామని ఆయన తెలిపారు. కబ్జాలకు సహకరించిన అధికా రులపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ శశాం క్‌ని కోరామన్నారు. చెరువులు, ప్రభుత్వ భూములు కాపాడాలని 8 నెలలుగా కబ్జాదారులపై కేసులు, అయా శాఖల అధికారులకు కూడా వినతులు అం



మాట్లాడుతున్న కేఎల్లార్

దజేశామన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలో కొత్త కుంట, సూరం చెరువుల పూడ్చివేత, రియల్ట ర్లపై కేసులు నమోదు చేయాలని కలెక్టర్, రెవెన్యూ, ఇరిగేషన్ మంత్రుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. రైతు రుణమాఫీని అర్హులందరికీ చేస్తామని తెలిపారు. గ్రామాలు, బస్తీలను బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ల క్ష్యం చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో కొచ్చిన కొద్ది నెలల్లో సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి పనులు చేయించామని తెలిపారు. త్వరలో నియోజ కవర్గానికి నిధులు మంజూరు చేయిస్తానన్నారు. తన వివరణ లేకుండా తప్పుడు వార్తలు రాసే వారిపై లీగల్, పరువు నష్టం దావా వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దేప భాస్కర్ రెడ్డి, మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, కందుకూరు మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ వైస్ చైర్మన్ భవానీ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు నేనావత్ రాజు నా యక్, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, కృష్ణా నాయక్, వత్తుల రఘుపతి, విఠల్ నాయక్, జంగ య్య, మల్లేష్, ప్రభాకర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, చిత్ర సా యిలు, పాండు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

బడంగ్‌పేట్: కార్పొరేషన్ పరిధిలోని కుర్మల్‌గూడ జేఎన్ఎంయూఆర్ఎం గృహ సముదాయాల్లోని పేదలకు శనివారం వికాస్ ఫౌండేషన్, కార్మిక కర్షక కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు పం పిణీ చేశారు. ముఖ్య అతిథిగా బడంగ్‌పేట కార్పొరే షన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి హాజరై పేదలకు నిత్యావసర సరుకులు అందజే శారు. కార్యక్రమంలో కార్మిక కర్షక కాంగ్రెస్ చైర్మన్ కౌశల్ సమీర్, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ గాయ త్రీహిల్స్ కాలనీలో సీసీరోడ్డు నిర్మాణ పనులను మేయర్ పారిజాత ప్రారంభించారు. కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ అమిత, ఏఈ సాయిరాం, కాలనీవాసులు పాల్గొన్నారు.



కుర్మల్‌గూడలో పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తున్న దాతలు

కుంటలను తలపిస్తున్న రోడ్లు



తుక్కుగూడ ఔటర్ సర్వీస్ రోడ్డు వద్ద నిలిచిన నీరు

తుక్కుగూడ: ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి మున్సిపాలిటీ ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. శనివారం ఉదయం నుంచి ముసురు వాన పడుతుండడంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వెళ్ల డానికి తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నెహ్రూ ఔటర్ రింగు రోడ్డు ఎగ్జిట్-14 వద్ద వర్షపు నీరు నిలవడం తో శ్రీశైలంజాతీయ రహదారి, ఔటర్ సర్వీస్ రోడ్డులో నీరు నిలిచింది. పలు గ్రామాల ప్రధాన రహదారులు, వీధులు పూర్తిగా జలమయంగా మారాయి. బాగ్ మంఖాల్ వాగు, పులిందర్ వాగులు ఉధృతంగా ప్రవహించాయి.



మహేశ్వరం: మన్సాన్‌పల్లి చౌరస్తాలో గుంతలమయమైన రోడ్డు

భక్తి మార్గంతో ముక్తి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- దేవాలయాల్లో శ్రావణమాస పూజలు

తలకొండపల్లి: ప్రతిఒక్కరూ భక్తి మార్గాన్ని ఎంచు కోవాలని దీంతో ముక్తి లభిస్తుందని ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని రామకృష్ణాపురంలో బూర్జుగడ్డ వీరహ న్మాన్ దేవాలయంలో శనివారం శ్రావణ మాస పూజలు నిర్వహించారు. ఆలయంలో యజ్ఞహో మాలు, కలశ పూజలు, అఖండ దీపారాధన, పారా యణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మె ల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు చేశా రు. ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్యేను సన్మానించి వేద ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

భవనం ప్రారంభించిన ఎమ్మెల్యే

రామకృష్ణాపురంలోని హన్‌మాన్ ఆలయంలో శతా బ్ది టౌన్‌షిప్ యండీ కాసు శ్రీనివాస్‌రెడ్డి తన సొంత డబ్బులతో రూ.10లక్షలతో భవనాన్ని నిర్మించారు. దీన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభిం చారు. కాసు శ్రీనివాస్‌రెడ్డి నిర్మించిన రోడ్డు డ్యాం, వాటర్ పైపులు, డ్రైనేజీ జాలీలను ఆయన ప్రారం భించారు.

రక్తదాన శిబిరం

ఆమనగల్లు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభిం చారు. ఈ శిబిరంలో 35 మంది రక్తాన్ని దానం చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కేశవ రెడ్డి, కాసు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి మోహన్‌రెడ్డి, జిల్లా చైర్మన్ జూలూరి రమేశ్, ఓంకారం, అంజిరెడ్డి కేకే రెడ్డి, అంజ య్యగుప్తా, బాల్‌రెడ్డి, రేణురెడ్డి, యాట నర్సింహ, పీఆర్‌ఓ పాషా, రాజశేఖర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



రామకృష్ణాపురంలో భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తదితరులు

బీసీ మహాధర్నాను విజయవంతం చేయండి

మాడ్గుల: సెప్టెంబర్ 2న కల్వకుర్తిలో నిర్వహించనున్న బీసీ మహాధర్నా విజయవం తం చేయాలని తెలంగాణ బ్లాక్ వాయిస్ వ్యవస్థాపకుడు శ్రీధర్ గోవిందు పేర్కొన్నారు. శనివారం మాడ్గుల అంబేడ్కర్ చౌరస్తాలో బీసీ మహాధర్నా పోస్టర్ ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా శ్రీధర్ గోవిందు మాట్లాడుతూ కల్వకుర్తిలో సోమవారం అమ రవీరుల స్థూపం వద్ద నిర్వహించనున్న ధర్నాకు పార్టీలకు అతీతంగా పాల్గొన్నాలని ఆయన పిలుపు నిచ్చారు. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్, అనిల్, సైదులు, వెంకట్, శంకర్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాడ్గుల సీఐగా జగదీశ్

మాడ్గుల: మాడ్గుల సీఐగా జగదీశ్ శనివారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. మాడ్గుల సీఐగా పని చేసిన నాగరాజు గౌడ్ హయత్‌న గర్‌కు బదిలీ అయ్యారు. మాడ్గుల నూతన సీఐ ఇందు జగదీశ్ ఎల్బీనగర్ ట్రాఫిక్ నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా మాడ్గుల పోలీస్ స్టేషన్లో బాధ్యతలు స్వీకరిం చిన ఆయనను ఎస్ఐలు, సిబ్బంది మర్యా దపూర్వకంగా సత్కరించారు.

అదనపు బస్సు నడపాలంటూ నిరసన



నిరసనలో పాల్గొన్న యాదయ్య

మంచాల: ప్రయాణికుల ఇబ్బందులను దృ ష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అదనపు బస్సు సర్వీసును నడిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు పగుడాల యాదయ్య డిమాండ్ చేశారు. శనివారం మంచాల మం డలంలోని చెన్నారెడ్డి గూడ గ్రామంలో నిర సన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బండలేమూర్ వయా చెన్నారెడ్డి గూడ మీదుగా వచ్చే బస్సు ప్రయా ణికులతో కిక్కిరిసి ఉంటుందన్నారు. చెన్నా రెడ్డి గూడ గ్రామ ప్రజలు బస్సు ఎక్కడానికి స్థలం కూడా ఉండడం లేదన్నారు. ఈ విష యంలో ప్రభు త్వం ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం స్పందించక పోతే కాలి నడకన ఇబ్రహీంపట్నం చేరుకొని ఆర్టీసీ డిపోను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు స్వామి, తదిత రులు పాల్గొన్నారు.

బాల సభలు భవితకు సోపానం

ఆమనగల్లు: పట్టణంలోని కస్తూర్బాగాంధీ బాలి కల విద్యాలయంలో శనివారం వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బాలసభ ఆకట్టుకుంది. విద్యార్థులే ముఖ్య అతిథులుగా వ్యవహరిస్తూ దీన్ని నిర్వహించారు. ఈ సభలో భాగంగా విద్యార్థులు తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించారు. కొందరు కథలు చెప్పగా మరికొం దరు పాట లు పాడి వినిపించారు. అనంతరం క్విజ్‌పోటీలను నిర్వహించారు. వేదికపై డీఈఓ, ఎంఈఓలుగా వ్యవహరిస్తూ తోటి విద్యార్థులను అభినందించారు. కేజీబీవీ ప్రత్యేకాధికారి పద్మ జ్యోతి, ఉపాధ్యాయులు ధనలక్ష్మి, వసంత, పార్వ తి, సునీత, సరిత, చంద్రకళ, వందేమాతరం ఫౌం డేషన్ వాలంటీర్ కవిత పాల్గొన్నారు.

కడ్తాల్‌లో..

కడ్తాల్: బాలసభలు విద్యార్థుల భవితకు సోపానం గా నిలుస్తాయని, వారిలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇవి దోహదపడుతాయని కేజీ బీవీ ఎస్‌ఓ అనిత పేర్కొన్నారు. మండల కేంద్రం లోని కేజీబీవీ పాఠశాలలో వందేమాతరం ఫౌండే షన్ ఆధ్వర్యంలో శనివారం బాలసభ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్‌ఓ అనిత మాట్లాడుతూ విద్యార్థులో దాగి ఉన్న సృజనాత్మక తను వెలుగులోకి తీసుకురావడానికి దోహదప డాలని తెలిపారు. ఈ సభలో విద్యార్థులు డీఈఓ, ఎంఈఓ, ప్రిన్సిపాల్, యాంకర్లుగా వ్యవహరించి అలరించారు.



ఆమనగల్లు: పాటలు పాడుతున్న విద్యార్థులు

జాబ్‌కార్డు ఉన్న కూలీలందరికీ పనులు

ఆమనగల్లు: మండలంలో జాబ్‌కార్డు కలిగిన కూలీ లందరికీ ఉపాధి కల్పిస్తామని ఎంపీడీఓ కుసుమ మాధురి చెప్పారు. శెట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం రోజ్‌గార్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఈజీఎస్ కూలీలతో సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈజీఎస్ పథకంలో జాబ్‌కార్డు కలిగిన కూలీలు ఎంతమంది ఉన్నారు? గ్రామంలో చేపడుతున్న పనుల వివ రాలు? చేసిన పనులకు సంబంధించి చెల్లించిన బిల్లులు తదితర వివరాలను ఆమె చదివి వినిపిం చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ కుసుమమాధురి మాట్లాడారు. చేసిన పనికి ప్రతివారం బిల్లులు చెల్లించాలని చెప్పారు. ఈ సమావేశంలో ఏపీఓ మాధవరెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్ జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణయ్య, గ్రామ కార్యదర్శి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నర్సరీని కుసుమమాధురి సందర్శించారు.



శెట్టిపల్లిలో కూలీలకు పే స్లిప్పులను అందిస్తున్న ఎంపీడీఓ మాధురి

హనుమంతుడికి ప్రత్యేక పూజలు

షాద్‌నగర్: మున్సిపాలిటీ పరిధిలోని సోలీపూర్ గ్రామ శివారులో ఉన్న చౌడమ్మగుట్ట హనుమాన్ దేవాలయంలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వామివారి పల్లకీ సేవ కార్యక్రమంలో భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు. ఆలయ అర్చకులు రఘుపతిశర్మ, రాఘవేంద్రచార్య, కృష్ణ, ప్రమోద్, సునీల్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనం తరం ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో హైద రాబాద్‌లోని కూకట్‌పల్లికి చెందిన తుంగలి రామ చంద్ర యాదవ్, మంజుల దంపతులు భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో శ్రీశైలంగౌడ్, వసంతరావు, రఘుగౌడ్, రమే శ్‌ముదిరాజ్, శ్రీశైలంయాదవ్, రఘునందన్‌రెడ్డి, లక్ష్మణ్, బచ్చన్న, కిషన్‌నాయక్, రాఘవేందర్, నర్సింలు, శ్రీనివాస్, నారాయణ, వీర్లపల్లి కృ ష్ణయ్య, లక్ష్మీకాంత్‌రెడ్డి, శంకర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ వృత్తి ఉన్నతమైనది

ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల: ఉపాధ్యాయ వృత్తి అనేది ఎంతో ఉన్నతమై నదని ఉపాధ్యాయులను గౌరవించి పూజించటం మన సంప్రదాయమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని వీరయ్య ఫంక్షన్‌హాల్‌లో శనివారం చేవెళ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఖాజాపాష పదవీ విరమణ సన్మాన సభ నిర్వహించారు. ఈ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గురువులేనిది విద్యలేదనే మాట అందరూ గుర్తుంచుకోవాల న్నారు. చదువునేర్పించిన గురువును ఎప్పటికీ మరిచిపోలేరన్నారు. పదవీ విరమణ అనేది ప్రతీ ఉద్యోగికి సహజమన్నారు. పదవీ విరమణ పొం దిన ఖాజాపాష శేష జీవితం ఆయురారోగ్యాలతో కుటుంబంతో సంతోషంగా ఉండాలని కోరుకుం టున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యా యులు, ఉపాధ్యాయ సంఘం నాయకులు పదవీ విరమణ పొందిన ఖాజాపాషాను ఘనంగా సన్మా నించారు. ఆయనతో వున్న అనుబంధాలను ఉపా ధ్యాయులు, ఉపాధ్యాయ సంఘం నాయకులుగా ఆయన చేసిన సేవలను వారు గుర్తు చేసుకు న్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఎం. విజ యలక్ష్మి, పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల మాజీ సర్పంచ్ బి.శైలజ కాంగ్రెస్ నాయకు రాలు సమత, నాయకులు వసంతం, వీరేందర్ రెడ్డి, ఆగిరెడ్డి, టేకుపల్లి శ్రీను, పలు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పర్వత్‌రెడ్డి, పోచయ్య, చెన్నయ్య, హన్మంత్‌రెడ్డి, చేవెళ్ల మండల విద్యా ధికారి అక్బర్, మొయినాబాద్ ఎంఈఓ వెంక టయ్య, జిల్లా ఉపాధ్యాయ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో ప్రశాంతత



మర్రి నిత్యనిరంజన్ రెడ్డి దంపతులను శాలువా కప్పి సన్మానించిన ఉత్సవ కమిటీ సభ్యులు

మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి

మంచాల: ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాం తత కలుగుతుందని ఆదిబట్ల మున్సిపాలిటీ చైర్మన్, పీసీసీ సభ్యుడు, మంచాల మాజీ జెడ్పీటీసీ సభ్యు రాలు, మర్రి నిత్యనిరంజన్‌రెడ్డి దంపతులు పేర్కొన్నారు. శనివారం మంచాల మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో పోచమ్మ దేవత విగ్రహ ప్రతి ష్ఠోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసే దైవ కార్యాలలో పాల్గొనాలని చెప్పారు. గ్రామాల్లో అన్ని వర్గాల వారు కలిసి మెలసి నిర్వహించుకునే దేవత ఉత్సవాలు మరింత గొప్పగా చేసుకోవాలని పేర్కొ న్నారు. వర్షాలు కురిసి, పంటలు బాగా పండి ప్రజలందరు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ చంద్రయ్య, మాజీ వైస్ ఎం పీపీ దన్నె భాషయ్య, మాజీ సర్పంచ్ బొడ్డు నాగరాజు గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు, పీఏసీ ఎస్ డైరెక్టర్ వింజమూరి రాంరెడ్డి, గ్రామ పెద్దలు మల్లేశ్, చంద్రయ్య, నాగరాజు, యాదయ్య, శర్మ, సత్యనారాయణ, జంగయ్య, రమేష్, రాజు, వెంక టేశ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికీ రుణమాఫీ చేస్తాం

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి
- కొనసాగుతున్న వివరాల సేకరణ

ఆమనగల్లు: ఆమనగల్లు మండలంలో అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేస్తామని మండల వ్యవ సాయాధికారి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళ పల్లి, చింతలపల్లి గ్రామాలలో శనివారం వ్యవసా యాధికారి శ్రీనివాస్‌గౌడ్, ఏఈఓలు ప్రభావతి, నిఖితలు కుటుంబ నిర్ధారణ సర్వే చేపట్టారు. ఇం దులో భాగంగా రైతుల నుంచి దరఖాస్తులు స్వీక రించారు. అనంతరం శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతులు కుటుంబ ధ్రువీకరణ పత్రాన్ని నింపి కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులను జతచేసి సెల్ఫీ ఫొటోతో తమకు అందజేయాలన్నారు. దీన్ని యాప్‌లో నమోదు చేసి అర్హులను గుర్తిస్తామన్నారు.

తుర్కయంజాల్‌లో..

తుర్కయంజాల్: అర్హులందరికీ మాఫీ అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. రైతు రుణ మాఫీపై నియోజకవర్గంలోని 9 రైతు సేవా సహ కార సంఘాల సీఈఓలతో ఆయన తొర్రూర్‌లోని క్యాంపు కార్యాలయంలో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 సహకార సంఘాల్లో 8,041 మంది రైతులు రూ.46,64,96,415 రుణంగా తీసుకున్నారని, ఇప్ప టివరకు 3,086 మంది రైతులకు రూ.19,56,86,581 మాఫీ అయ్యాయని తెలిపారు. ఇంకా మిగిలిన రైతులకు వెంటనే మాఫీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఈఓలు వినతి పత్రం అం దజేశారు.



ముద్విన్‌లో వివరాలు సేకరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

కడ్తాల్‌లో..

కడ్తాల్: రుణమాఫీ కాని రైతుల వివరాల సేకరణ మండలంలో ముమ్మరంగా సాగుతుంది. శనివారం మండల పరిధిలోని ముద్విన్ గ్రామంలో ఏవో శ్రీలత ఆధ్వర్యంలో సేకరిస్తున్నారు. రైతుల వివరా లను గుర్తించి కుటుంబ నిర్ధారణ సర్వే నిర్వహి స్తున్నారు. కుటుంబ సభ్యుల ఫొటో, ఆధార్ తది తర వివరాలను తీసుకొని ప్రభుత్వం రూపొందిం చిన ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ సం దర్భంగా ఏవో శ్రీలత మాట్లాడుతూ ప్రతి గ్రామం లో సర్వే నిర్వహించి అర్హులను గుర్తించి రుణమాఫీ చేయనున్నట్లు చెప్పారు. ఆధార్, బ్యాంక్ ఖాతాలో పేరు వేరుగా ఉంటే బ్యాకు అధికారులను సంప్ర దించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ ఆదిలక్ష్మి, వ్యవసాయ విస్తరణ అధికారులు అభి నవ్, రైతులు పాల్గొన్నారు.



ఆమనగల్లు: మంగళపల్లిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఓ శ్రీనివాస్‌గౌడ్